www.aksharadarbar.com

శనివారం 01, జూన్ 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :101 | పేజీలు : 05 | వెల : 05

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ

శుభాకాంక్షలు

సింగతి మల్లికార్జున్
సెల్ : 9849847994

మట్ట రాజు
సెల్ : 9989885098

సింగతి జనార్దన్
సెల్ : 9849737165

కానుగంటి సురేష్
సెల్ : 984084897

GRB

గిర్నిబావి కన్వెన్షన్ హాల్ A/c

గ్రా॥ గిర్నిబావి, మం॥ దుగ్గొండి, జి॥ వరంగల్

Contact us : 9849847994, 9989885098, 9849737165, 9840848971

www.aksharadarbar.com
శనివారం 01, జూన్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :101 | పేజీలు : 05 | వెల : 05

4న ఉదయం 8 గంటలకు

ఓట్ల లెక్కింపు ప్రారంభం

సీఈవో వికాస్‌రాజ్

04

అక్షర దర్బార్, హైదరాబాద్: జూన్ 4న ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని, మొదటగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు ఉంటుందని సీఈవో వికాస్‌రాజ్ వెల్లడించారు.

నాన్ లేఅవుట్ ఫుల్ బెనిఫిట్

ప్లాట్ల రిజిస్ట్రేషన్లలో ప్రభుత్వ నిబంధనలకు పాతర

- దర్జాగా నాన్ లేఅవుట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లు
- ప్రతిఫలంగా ప్లాట్ లెక్కన వసూళ్లు
- కొన్నిచోట్ల ఏకంగా బినామీల పేర ప్లాట్ల రిజిస్ట్రేషన్
- రిజిస్ట్రేషన్ శాఖలో తమ రూటే సప'రేటు' అనే రీతిలో కొందరి తీరు
- అక్రమాలపై పరకాలలో తెరపైకి ఆసక్తికర చర్చ

అక్రమార్జన కోసం పరకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోని కొందరు తమ రూటే సప'రేట్' అనే రీతిలో వ్యవహరిస్తున్నారు. అందిన కాడికి దండుకోవడమే టార్గెట్ గా పెట్టుకుని అడ్డదారులు తొక్కుతున్నారు. ప్లాట్లు, ఇండ్లు, లీజు, రెంట్, మార్టిగేజ్, ఇతర రిజిస్ట్రేషన్లలో ప్రభుత్వ నిబంధనలకు పాతరేస్తున్నారు. తాము చేసే పనుల్లో కొన్నింటికి భారీ నజరాణాలు అందుకుంటున్నారు. నవ్విపోదురు గాక మాకేమిటి... అనే తరహాలో ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా నాన్ లేఅవుట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ లలో పెద్ద మొత్తంలో ఆర్థిక లబ్ధి పొందుతున్నారు. నాన్ లేఅవుట్ ప్లాట్లలో విలువను బట్టి రేట్ ఫిక్స్ చేసి ప్లాట్ చొప్పున వసూళ్లు చేస్తున్నారు. ఎక్కువ మొత్తంలో ప్లాట్లు గల కొన్ని వెంచర్లలో ప్లాటు లెక్కన డబ్బు పుచ్చుకునే బదులు ఒక ప్లాట్ నే తమ బినామీ పేర రిజిస్ట్రేషన్ చేయిస్తున్న ఉదంతాలు కూడా లేకపోలేదు. రెండు మూడు మండలాల్లోని ఇది జరిగినట్లు ప్రభుత్వ నిఘా విభాగాల దృష్టికి వచ్చినట్లు తెలిసింది. మొత్తానికి ఇక్కడ నాన్ లేఅవుట్.. ఫుల్ బెనిఫిట్ అనే నినాదంతో దందా నడుస్తున్నట్లు టాక్. ఇక కోర్టు కేసులో ఉన్న స్థలాలను సైతం ఇంటి నెంబర్ల ఆధారంగా రిజిస్ట్రేషన్ గావించి పెద్ద మొత్తంలో ఫైనాన్షియల్ గా ప్రయోజనం పొందారు. ఇవన్నీ కూడా ఆఫీసులో అన్నీ తానై వ్యవహరిస్తున్న అజేయుడు బాస్ అనుమతితో నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ నిఘా విభాగాలకు ఫిర్యాదులు అందాయని తెలిసింది. నిబంధనలకు విరుద్ధంగా నాన్ లేఅవుట్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేశారని, అందులో నాలా కన్వర్షన్ జరిగిన ఒక డాక్యుమెంట్ భూమిని భాగాలుగా రిజిస్ట్రేషన్ చేశారనే ఆరోపణలపై కొద్దిరోజుల క్రితం వరంగల్ జిల్లాలో ఖిలా వరంగల్ ఇంచార్జి సబ్ రిజిస్ట్రార్ పై సస్పెన్షన్ వేటు పడిన నేపథ్యంలో పరకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో జరిగిన నాన్ లేఅవుట్ల రిజిస్ట్రేషన్లపై చర్చ తెరపైకి వచ్చింది. ఇక్కడ జరిగిన నాన్ లేఅవుట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ లపై ఈ శాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా? ఉపేక్షిస్తారా? అనేది ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది.

- అక్షర దర్బార్, నిఘా విభాగం

03

ఉత్సవాలకు గవర్నర్‌ను ఆహ్వానించిన సీఎం

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. రాజ్ భవన్ లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. ఈ క్రమంలోనే రాష్ట్ర అవిర్భావ వేడుకలకు రావాలని గవర్నర్ ను ఆహ్వానించారు.దాదాపు 40 నిమిషాల పాటు వారు గవర్నర్ తో భేటీ అయ్యారు. అలాగే వేడుకలకు సంబంధించిన వివరాలను సీపీ రాధాకృష్ణన్ కు ముఖ్యమంత్రి వివరించారు.

- అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

04

కేయూలో ఆందోళన

కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్న రాష్ట్ర అధికారిక చిహ్నం మార్పు నిర్ణయం స్టేట్ పాలిటిక్స్‌లో కాకరేపుతోంది. స్టేట్ అఫిషియల్ లోగోలో ప్రస్తుతం ఉన్న చార్మినార్, కాకతీయ కళాతోరణం తొలగించాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ డెసిషన్‌పై బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు భగ్గుమంటున్నాయి.

—అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

04

03

మోడీకే పట్టం!

బీజేపీ వైపు ఎగ్జిట్ పోల్స్

* తెలంగాణలోనూ వికసించనున్న కమలం

దేశంలో సార్వత్రిక ఎన్నికల సమరం సమాప్తమైంది. మొత్తం 7 దశల్లో ఈ సారి లోక్ సభ ఎన్నికల పోలింగ్ జరగగా.. తుది దశ పోలింగ్ శనివారం సాయంత్రం గంటలకు ముగిసింది. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా కంప్లీట్ కావడంతో వివిధ ప్రైవేట్ సర్వే సంస్థలు, మీడియా ఛానెళ్లు ఎగ్జిట్ పోల్స్ విడుదల చేశాయి. ఓటర్లు ఎవరికీ పట్టం కట్టారో అంచనాలు వెల్లడించాయి. — అక్షర దర్బార్, హైదరాబాద్

ఇండియా న్యూస్ -డీ డైనమిక్స్	రిపబ్లిక్ భారత్-పీమార్క్
బీజేపీ+ 371	బీజేపీ+ 359
కాంగ్రెస్+ 125	కాంగ్రెస్+ 154
ఇతరులు 47	ఇతరులు 30

రిపబ్లిక్‌భారత్ -మ్యాట్రిజ్	జన్‌కీబాత్
బీజేపీ+ 353-368	బీజేపీ+ 362-392
కాంగ్రెస్+ 118-133	కాంగ్రెస్+ 141-161
ఇతరులు 43-48	ఇతరులు 10-20

- ప్లాట్ల రిజిస్ట్రేషన్లలో ప్రభుత్వ నిబంధనలకు పాతర
- దర్జాగా నాన్ లేఅవుట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లు
- ప్రతిఫలంగా ప్లాట్ లెక్కన వసూళ్లు
- కొన్నిచోట్ల ఏకంగా బినామీల పేర ప్లాట్ల రిజిస్ట్రేషన్
- రిజిస్ట్రేషన్ శాఖలో తమ రూటే సప'రేటు'
- అక్రమాలపై పరకాలలో తెరపైకి ఆసక్తికర చర్చ

నాన్ లేఅవుట్ ఫుల్ బెనిఫిట్

అక్షర దర్బార్, నిఘా విభాగం:

అక్రమార్జన కోసం పరకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లోని కొందరు తమ రూటే సప'రేట్' అనే రీతిలో వ్యవహరిస్తున్నారు. అందిన కాడికి దండుకోవడమే టార్గెట్ గా పెట్టుకుని అడ్డదారులు తొక్కుతున్నారు. ప్లాట్లు, ఇండ్లు, లీజు, రెంట్, మార్టిగేజ్, ఇతర రిజిస్ట్రేషన్లలో ప్రభుత్వ నిబంధనలకు పాతరేస్తున్నారు. తాము చేసే పనుల్లో కొన్నింటికి భారీ నజరాణాలు అందుకుంటున్నారు. నవ్విపోదురు గాక మాకేమిటి... అనే తరహాలో ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా నాన్ లేఅవుట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ లలో పెద్ద మొత్తంలో ఆర్థిక లబ్ధి పొందుతున్నారు. నాన్ లేఅవుట్ ప్లాట్లలో విలువను బట్టి రేట్ ఫిక్స్ చేసి ప్లాట్ చొప్పున వసూళ్లు చేస్తున్నారు. ఎక్కువ మొత్తంలో ప్లాట్లు గల కొన్ని వెంచర్లలో ప్లాటు లెక్కన డబ్బు పుచ్చుకునే బదులు ఒక ప్లాట్ నే తమ బినామీ పేర రిజిస్ట్రేషన్ చేయిస్తున్న ఉదంతాలు కూడా లేకపోలేదు. రెండు మూడు మండలాల్లోని ఇది జరిగినట్లు ప్రభుత్వ నిఘా విభాగాల దృష్టికి వచ్చినట్లు తెలిసింది. మొత్తానికి ఇక్కడ నాన్ లేఅవుట్.. ఫుల్ బెనిఫిట్ అనే నినాదంతో దందా నడుస్తున్నట్లు టాక్. ఇక కోర్టు కేసులో ఉన్న స్థలాలను సైతం ఇంటి నెంబర్ల ఆధారంగా రిజిస్ట్రేషన్ గావించి పెద్ద మొత్తంలో ఫైనాన్షియల్ గా ప్రయోజనం పొందారు. ఇవన్నీ కూడా ఆఫీసులో అన్నీ తానై వ్యవహరిస్తున్న అజేయుడు బాస్ అనుమతితో నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ నిఘా విభాగాలకు ఫిర్యాదులు అందాయని తెలిసింది. నిబంధనలకు విరుద్ధంగా నాన్ లేఅవుట్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేశారని, అందులో నాలా కన్వర్షన్ జరిగిన ఒక డాక్యుమెంట్ భూమిని భాగాలుగా రిజిస్ట్రేషన్ చేశారనే ఆరోపణలపై కొద్దిరోజుల క్రితం వరంగల్ జిల్లాలో ఖిలా వరంగల్ ఇంచార్జి సబ్ రిజిస్ట్రార్ పై సస్పెన్షన్ వేటు పడిన నేపథ్యంలో పరకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో జరిగిన నాన్ లేఅవుట్ల రిజిస్ట్రేషన్లపై చర్చ తెరపైకి వచ్చింది. ఇక్కడ జరిగిన నాన్ లేఅవుట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ లపై ఈ శాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా? ఉపేక్షిస్తారా? అనేది ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది.

భారీగా వసూళ్లు

పరకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో కొత్తగా రియల్ ఎస్టేట్ వ్యాపారం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. ప్రధానంగా వరంగల్ మహానగరం రోజురోజుకీ విస్తరిస్తుండటంతో ఈ కార్యాలయం పరిధిలోని దామెర, ఆత్మకూరు తదితర మండలాల్లో నూతనంగా వెంచర్లు వెలుస్తున్నాయి. రియాల్టర్లు కొందరు వ్యవసాయ భూములను కొనుగోలు చేసి నాలా కన్వర్షన్ చేయడం ద్వారా వెంచర్లుగా తీర్చిదిద్దుతున్నారు. లేఅవుట్ చేయకుండానే ఈ వెంచర్లలోని నాన్ లేఅవుట్ ప్లాట్లను అమ్మేస్తున్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం వీటిని రిజిస్ట్రేషన్ చేయకూడదు. అయితే రియల్టర్లు కొందరు తమ వెంచర్లలో నాన్ లేఅవుట్ ప్లాట్లను కొనుగోలు చేసిన వ్యక్తుల పేర రిజిస్ట్రేషన్ చేయించడానికి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆశ్రయిస్తున్నారు. అంతా నేనే తీరు ప్రదర్శిస్తున్న అజేయుడితో డీల్ మాట్లాడుతున్నారు. అవగాహన కుదరగానే ఫ్లాట్ లెక్కన ముడుపులు ముట్టజెబుతూ నాను లేఅవుట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకుంటున్నారు. ఈ వ్యవహారంలో ప్లాటుకు రూ.20 వేల నుంచి మొదలై ప్లాట్ విలువను బట్టి పెరుగుతున్నట్లు ప్రచారంలో ఉంది. ఏది ఏమైనా ఈ దందాలో డబ్బు పెద్ద మొత్తంలో చేతులు మారుతుందనేది సమాచారం. దామెర మండలంలోని వివిధ గ్రామాల పరిధిలో ఇది పలు వెంచర్లలో జరిగినట్లు తెలిసింది. ఆత్మకూరు మండలంలో కూడా ఒకటి రెండు గ్రామాల్లోనూ ఇదే జరిగినట్లు సమాచారం.

ఏకంగా ప్లాట్ల కైవసం

నాన్ లేఅవుట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లలో అన్నీ తానై వ్యవహరించిన వ్యక్తి బాస్ అనుమతితో కొన్ని వెంచర్లలో ప్లాట్లను పొంది బినామీల పేర రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలుస్తోంది. ఎక్కువ నాన్ లేఅవుట్ ప్లాట్లు గల కొన్ని పెద్ద వెంచర్లలో ఇది జరిగినట్లు సమాచారం. ఆయా వెంచర్ లోని నాన్ లేఅవుట్ ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తే ప్లాట్ లెక్కన సమర్పించుకునే ముడుపులకు బదులు అంత విలువచేసే ఓ ప్లాట్ ను రిజిస్ట్రేషన్ల విషయంలో శాఖలో తమకు సహకరించిన వారి బినామీల పేర సంబంధిత రియల్టర్ రిజిస్ట్రేషన్ చేయించినట్లు తెలిసింది. దామెర, ఆత్మకూరు మండలాల్లో ఇది జరిగిందని ప్రభుత్వ నిఘా విభాగాలకు అందిన ఫిర్యాదులో ఉన్నట్లు సమాచారం. ఇలా బినామీల పేర ప్లాటు రిజిస్ట్రేషన్ జరిగిన వెంచర్లను కూడా అందులో పేర్కొన్నట్లు తెలిసింది. అక్రమ రిజిస్ట్రేషన్ల ద్వారా పొందిన ఈ ఒక్కో ఫ్లాట్ విలువ రూ.లక్షల్లో ఉంటుందని సమాచారం. నాన్ లేఔట్ ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్లు, వీటిని రిజిస్ట్రేషన్ చేసినందుకు చేతులు మారిన ముడుపులు, ఆమ్యామ్యాల కింద కొన్ని వెంచర్లలో ఏకంగా బినామీల పేర రిజిస్ట్రేషన్ జరిగిన ప్లాట్ల విషయమై తాజాగా నిఘా విభాగాలు తమ నెట్ వర్క్ ద్వారా సమాచారాన్ని సేకరిస్తున్నట్లు తెలిసింది. ఇక్కడ నిబంధనలకు భిన్నంగా జరిగిన నాన్ లేఅవుట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ల విషయమై శాఖ ఉన్నతాధికారులు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఆటో డ్రైవర్ దారుణ హత్య

అక్షర దర్బార్ వరంగల్ ప్రతినిధి: ఆటో డ్రైవర్ దారుణ హత్యకు గురయ్యారు. శుక్రవారం రాత్రి జరిగిన దాడిలో ప్రేమ్ సాగర్ అనే డ్రైవర్ మరణించాడు. వరంగల్ 18వ డివిజన్ లేబర్ కాలనీ సమీపంలోని ఓ బిర్యాని సెంటర్ లో ఘర్షణ చెలరేగింది. కాంగ్రెస్ నాయకుడు జన్ను అరవింద్ ఆటో డ్రైవర్ ప్రేమ్ సాగర్ పై దాడి చేయడంతో ఘటనా స్థలంలో మృతిచెందాడు. జన్ను అరవింద్ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో లొంగిపోయినట్టు సమాచారం. హత్యపై పోలీసులు విచారణ చేపట్టారు.

ముగిసిన లోకసభ ఎన్నికలు

అక్షర దర్బార్, ఢిల్లీ: లోకసభ ఎన్నికలు శనివారంతో ముగిసాయి. మొత్తం ఏడు విడతల్లో ఎన్నికలు నిర్వహించారు. చివరి విడత ఎన్నికలు శనివారం జరిగాయి. లోక్సభ చివరి దశ పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు 58.34 శాతం ఓటింగ్ నమోదయింది. ఈ విడతలో 57 నియోజక వర్గాల్లో 904 మంది బరిలో దిగగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

బీజేపీ వైపు ఎగ్జిట్ పోల్స్

- తెలంగాణలోనూ వికసించనున్న కమలం
- దేశంలో మరోసారి మోడీ మేనియా
- అన్ని సర్వేలన్నీ బీజేపీ వైపే..
- చరిత్ర సృష్టించనున్న ఎన్డీయే

అక్షర దర్బార్, హైదరాబాద్: దేశంలో సార్వత్రిక ఎన్నికల సమరం సమాప్తమైంది. మొత్తం 7 దశల్లో ఈ సారి లోక్ సభ ఎన్నికల పోలింగ్ జరగగా.. తుది దశ పోలింగ్ శనివారం సాయంత్రం గంటలకు ముగిసింది. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా కంప్లీట్ కావడంతో వివిధ ప్రైవేట్ సర్వే సంస్థలు, మీడియా ఛానెళ్లు ఎగ్జిట్ పోల్స్ విడుదల చేశాయి. ఓటర్లు ఎవరికీ పట్టం కట్టారో అంచనాలు వెల్లడించాయి.

లోక సభ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ అన్ని సర్వేల్లో బీజేపీకే మెజార్టీ స్థానాలు వస్తాయని పేర్కొన్నాయి. సార్వత్రిక సమరం ముగియడం వల్ల లోక్సభతో పాటు నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలకు సంబంధించిన ఎగ్జిట్ పోల్స్ అంచనాలు వెలువడ్డాయి. ఎక్కువ శాతం ఎన్డీఏ కూటమిదే విజయమని చెబుతున్నాయి.

తెలంగాణ లోకసభ ఎగ్జిట్ పోల్స్

తెలంగాణలో లోక్సభ ఎన్నికల్లో ఈసారి కమలం వికసించనుందని ఎగ్జిట్‌పోల్స్ అంచనా వేశాయి. రాష్ట్రంలో ఈసారి అనూహ్యంగా ఓటర్లు బీజేపీ వైపు మొగ్గుచూపారని వెల్లడించాయి. మొత్తం 17 లోక్సభ స్థానాల్లో అధికార కాంగ్రెస్, బీజేపీల మధ్య ప్రధాన పోటీ సాగిందని తెలిపింది. అధికార కాంగ్రెస్ 7 నుంచి 9 స్థానాల్లో గెలుస్తుందని, పీపుల్స్ పల్స్ అంచనా వేసింది. బీజేపీ 6 నుంచి 8, బీఆర్ఎస్, ఎమ్ఐఎమ్, చెరో స్థానంలో విజయం సాధిస్తాయని తెలిపింది.

ఇండియా టీవీ పోల్స్ ప్రకారం 8 నుంచి పది స్థానాలను బీజేపీ దక్కించుకుంటుందని పేర్కొంది. కాంగ్రెస్ 6 నుంచి 8 స్థానాల్లో గెలిచే అవకాశం ఉందని చెప్పింది. బీఆర్ఎస్, ఎమ్ఐఎమ్ చెరో స్థానానికి పరిమితమవుతాయని పేర్కొంది. బీజేపీ 9 నుంచి 12 స్థానాల్లో విజయం సాధిస్తుందని జన్‌కీబాత్ అంచనా వేసింది. కాంగ్రెస్ 4 నుంచి 7 స్థానాల్లో గెలిచే అవకాశం ఉందని తెలిపింది. బీఆర్ఎస్ ఒక్కస్థానంలో గెలుస్తుందని చెప్పింది.

కమలం 8 నుంచి పది స్థానాల్లో విజయకేతనం ఎగురువేస్తుందని ఇండియా టీవీ–సీఎన్ఎక్స్ వెల్లడించింది. కాంగ్రెస్ 6 నుంచి 8 స్థానాలకు పరిమితమవుతుందని చెప్పింది. ఒక్క స్థానంలో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని తెలిపింది. కాంగ్రెస్, బీజేపీలు హోరాహోరీగా పోటీ ఉందని ఏబీపీ–సీ ఓటర్ అంచనా వేసింది. ఇరు పార్టీలు 7 నుంచి 9 స్థానాల్లో గెలిచే అవకాశం ఉందని పేర్కొంది. బీఆర్ఎస్‌కు సున్నాకు పరిమితమవ్వగా, ఇతరులు ఒక్క స్థానంలో విజయం సాధిస్తారని వెల్లడించింది.

ఇండియా న్యూస్-డీ డైనమిక్స్
బీజేపీ+ 371
కాంగ్రెస్+ 125
ఇతరులు 47

రిపబ్లిక్ భారత్-పీమార్క్
బీజేపీ+ 359
కాంగ్రెస్+ 154
ఇతరులు 30

రిపబ్లిక్ భారత్-మ్యాట్రిజ్
బీజేపీ+ 353–368
కాంగ్రెస్+ 118–133
ఇతరులు 43–48

జన్‌కీబాత్
బీజేపీ+ 362–392
కాంగ్రెస్+ 141–161
ఇతరులు 10–20

న్యూస్ నేషన్
బీజేపీ+ 342–378
కాంగ్రెస్+ 153–169
ఇతరులు 21–23

గవర్నర్ ను కలిసిన సీఎం, డిప్యూటీ సీఎం

గవర్నర్ కు సీఎం ఆహ్వానం

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. ఈ క్రమంలోనే రాష్ట్ర అవిర్భావ వేడుకలకు రావాలని గవర్నర్‌ను ఆహ్వానించారు. దాదాపు 40 నిమిషాల పాటు వారు గవర్నర్‌తో భేటీ అయ్యారు. అలాగే వేడుకలకు సంబంధించిన వివరాలను సీపీ రాధాకృష్ణన్‌కు ముఖ్యమంత్రి వివరించారు. ఈ వేడుకలను జూన్ 2న సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భాగంగా హైదరాబాద్ ట్యాంక్‌బండ్ పరిసరాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. జూన్ 2న ఉదయం పరేడ్ మైదానంలో జాతీయ జెండా ఆవిష్కరణ ఉండనున్నాయి. సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు.

సోనియా పర్యటన రద్దు

అక్షర దర్బార్, హైదరాబాద్: సోనియా గాంధీ తెలంగాణ పర్యటన రద్దయింది. ఆదివారం జరగబోయే తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు అనారోగ్య కారణాల వల్ల సోనియా గాంధీ హాజరు కావడం లేదని కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

వడదెబ్బతో కాంగ్రెస్ నాయకుడు మృతి

అక్షర దర్బార్, మల్హర్ : మండలంలోని మల్లారం గ్రామంలో వడదెబ్బతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పల్నాటి రమేష్ (50) శుక్రవారం రాత్రి మృతి చెందారు. రమేష్ మే 28న బయటికి వెళ్లి ఇంటికి వచ్చిన క్రమంలో అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లుగా తెలిపారు. పెద్దదిక్కును కోల్పోవడంతో కుటుంబం రోడ్డున పడిందని, ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కాంగ్రెస్ నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అమరవీరులను స్మరించుకుందాం : మొలుగూరి

అక్షర దర్బార్, పరకాల : అమరవీరుల త్యాగాలను స్మరించుకుందాం.. తెలంగాణను కాపాడుకుందామని తొలి, మలిదశ ఉద్యమకారుడు, పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ 1969 నుండి తెలంగాణ స్వరాష్ట్రం వరకు ఎన్నో దశలుగా ఉద్యమాలు చేశామని, మలిదశ ఉద్యమంలో 1200 మంది ఉద్యమకారులు సమిధలై తెలంగాణ సాధనకు ప్రజలందరినీ ఏకతాటిపైకి తెచ్చిన వీరుల ఆత్మబలిదానాలు వృథా పోలేదని వారి ఆశయ సాధనకై కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని అన్నారు. పరకాల నియోజకవర్గం తెలంగాణ సాధనలో ఒక ప్రత్యేకతను సంతరించుకుందని తెలంగాణ ఉద్యమకారుడిగా తనను ఎమ్మెల్యేగా గెలిపించిందని గుర్తు చేశారు. తెలంగాణలో పదేళ్ల నుంచి ఉద్యమకారులను పట్టించుకోని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలందరూ మార్పు తీసుకొచ్చి తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు బహుమతిగా కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారని అన్నారు. తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

పకడ్బందీగా లెక్కింపు

4న ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం
- సీఈవో వికాస్ రాజ్

మాట్లాడుతున్న సీఈవో వికాస్ రాజ్

అక్షర దర్బార్, హైదరాబాద్: జూన్ 4న ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని, మొదటగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు ఉంటుందని సీఈవో వికాస్ రాజ్ వెల్లడించారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని సీఈవో అన్నారు. ఎన్నికల లెక్కింపు దగ్గర 4 అంచెల భద్రత ఉంటుందని తెలిపారు. హైదరాబాద్లోని బీఆర్కే భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉదయం 8.30 గంటలకు ఈవీఎంల ఓట్ల లెక్కింపు ప్రారంభంకానుందని వివరించారు. కౌంటింగ్ ఏజెంట్ల వద్ద, సిబ్బంది వద్ద కూడా సెల్ ఫోన్లు ఉండవని చెప్పారు. కౌంటింగ్ కేంద్రంలో ప్రతి మూల కవర్ చేసేలా సీసీ కెమెరాల నిఘా ఉంటుందని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి లెక్కింపు కేంద్రం వరకు, బారికేడ్లు, పటిష్ఠ భద్రత ఉంటుందన్నారు.రాష్ట్రంలో ఇప్పటివరకు 2.17 లక్షల పోస్టల్ బ్యాలెక్టు వచ్చాయని సీఈవో వికాస్ రాజ్ వివరించారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కోసం 276 టేబుళ్లు ప్రత్యేకంగా ఉంటాయన్నారు. మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలో అత్యధికంగా 24 రౌండ్లలో లెక్కింపు ఉంటుందన్నారు. మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలో అత్యల్పంగా 13 రౌండ్ల లెక్కింపు ఉంటుందని సీఈవో వికాస్ రాజ్ పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపులో దాదాపు 10 వేల మంది సిబ్బంది పాల్గొంటారన్నారు. సెగ్మెంట్ల వారీగా ఓట్ల లెక్కింపు సిబ్బందిని ర్యాండమ్గా కేటాయిస్తామని అన్నారు. 2400కు పైగా మైక్రో అబ్జర్వర్లు ఉంటారని సీఈవో వికాస్ రాజ్ స్పష్టం చేశారు. 12 కంపెనీల కేంద్ర బలగాలు స్ట్రాంగ్ రూంల వద్ద భద్రత నిర్వహిస్తారని చెప్పారు.

ముగిసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరం

శిక్షణ శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులు

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట మినీ స్టేడియంలో నెల రోజులుగా కొనసాగిన వేసవి కబడ్డీ, రెజ్లింగ్ శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా యువజన, క్రీడల అధికారి వరంగల్ జిల్లా టీవీఎస్ సత్యవాణి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సత్యవాణి మాట్లాడుతూ.. స్టేడియం లో త్వరలోనే రన్నింగ్ ట్రాక్, వాకింగ్ ట్రాక్, నీటి సదుపాయం, టాయిలెట్స్, లైటింగ్ సదుపాయం కల్పిస్తామని క్రీడాకారులకు, వాకర్స్ కు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రత్యేక అతిథి డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. నర్సంపేట మినీ స్టేడియం అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం గౌరవ అధ్యక్షుడు గూడపు భిక్షపతి, అధ్యక్షుడు సోనబోయిన సారంగపాణి, వరంగల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి బానోతు దేవిలాల్, వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి ఈసాల లక్ష్మయ్య, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ వరంగల్ స్టేడియం నర్సంపేట కబడ్డీ కోచ్ యాట రవికుమార్, రెజ్లింగ్ కోచ్ సిరపురపు మహేష్, వరంగల్ జిల్లా టార్గెట్ బాల్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి దొడ్డ కిరణ్, వాలీబాల్ ఇంచార్జ్ వజ్జ రాజేష్ తదితరులు పాల్గొన్నారు..

అవినీతిని ప్రోత్సహిస్తున్న టీఎస్ఎండీసీ

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్

అక్షర దర్బార్, మహాదేవపూర్: మహాదేవపూర్ మండలంలోని ఇసుక క్వారీల్లో టీఎస్ఎండీసీ అధికారులు అవినీతిని ప్రోత్సహిస్తున్నారని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ ఆరోపించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని మద్దులపల్లి, పలుగుల క్వారీలో ఇసుక క్వారీ యజమానులు యథేచ్ఛగా లోడింగ్ పేరుతో 2000, అదనపు బకెట్ కోసం రూ.2వేల నుండి రూ.3వేలు, లారీ పాసింగ్ కు రూ.200 చొప్పున వసూలు చేస్తున్నా టీఎస్ఎండీసీ అధికారులు కమిషన్లకు కక్కుర్తి పడి క్వారీ యజమానులకు వత్తాసు పలకడం దురదృష్టకరమని విమర్శించారు. ఈ విషయమై అధికారులకు ఫోన్ చేస్తే అందుబాటులోకి రావడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్

సమర్థవంతంగా విధులు నిర్వహించండి

- బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: వార్డు ఆఫీసర్ లు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో నూతనం గా బాధ్యతలు చేపట్టనున్న వార్డు ఆఫీసర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కమిషనర్ పాల్గొని మాట్లాడారు. నగర వ్యాప్తంగా ఉన్న 66 డివిజన్లకు వార్డు ఆఫీసర్లను కేటాయించిన నేపథ్యంలో వారు అంకిత భావం తో విధులు నిర్వహించాలని వార్డు ఆఫీసర్లు వారికి కేటాయించిన డివిజన్లలో స్థానిక కార్పొరేటర్ తో సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారం లో చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు రవీందర్ గౌడ్, కృష్ణా రెడ్డి ఐటి మేనేజర్ రమేష్, ఆర్వోలు యూసుపుద్దీన్, సుదర్శన్, షహజాది బేగం, శ్రీనివాస్, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి

ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్

విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల ముందు నిరసన

అక్షర దర్బార్, నర్సంపేట : నిబంధనలు పాటించకుండా ఇష్టారీతిలో వ్యవహరిస్తున్న నర్సంపేట మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, పీడీఎస్ యూ జిల్లా కార్యదర్శి అల్వాల నరేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం వారు మాట్లాడుతూ నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న20 పోస్టులను కలెక్టర్ ఆదేశాలు సైతం పాటించకుండా ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా భర్తీ చేశారని, ఇప్పటికైనా కలెక్టర్ తక్షణమే స్పందించి నర్సంపేట మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా భర్తీ చేసిన 20 పోస్టులను రద్దుచేసి నోటిఫికేషన్ విడుదల చేసి మళ్లీ ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే విద్యార్థి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు, సాయి, ప్రశాంత్ భూషణ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

కేయూలో ఆందోళన

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్న రాష్ట్ర అధికారిక చిహ్నం మార్పు నిర్ణయం స్టేట్ పాలిటిక్స్ లో కాకరేపుతోంది. స్టేట్ అఫిషియల్ లోగోలో ప్రస్తుతం ఉన్న చార్మినార్, కాకతీయ కళాతోరణం తొలగించాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ డెసిషన్‌పై బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు భగ్గుమంటున్నాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ అస్థిత్వంపై దాడి చేస్తోందని విమర్శల వర్షం కురిపిస్తున్నాయి. కాకతీయ కళాతోరణం తొలగింపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనానికి విద్యార్థులు యత్నించారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు విద్యార్థులను అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, విద్యార్థులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. విద్యార్థుల ఆందోళనతో క్యాంపస్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో పోలీసులు పలువురు స్టూడెంట్స్ ను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

రూ.10 లక్షల నకిలీ విత్తనాలు పట్టివేత

- ఇద్దరు అరెస్ట్, పరారీలో మరో ఇద్దరు
- నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్
- సీపీ అంబర్ కిషోర్ ఝా

నిందితుల వివరాలను వెల్లడిస్తున్న వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్న అంతర్ రాష్ట్ర ముఠాలోని సభ్యుడితో పాటు ప్రభుత్వ నిషేధిత గడ్డిమందును విక్రయిస్తున్న మరో నిందితుడిని టాస్క్ ఫోర్స్, గీసుగొండ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు. ఈ కేసులో మరో ఇద్దరు నిందితులు పరారీలో వున్నారు. ఈ రెండు ఘటనల్లో పోలీసులు సుమారు రూ.10లక్షల విలువైన 310 కిలోల నకిలీ పత్తి విత్తనాలు, రెండు సెల్‌ఫోన్లు, రూ.1.10 లక్షల విలువగల 122 లీటర్ల నిషేధిత గడ్డి మందును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు సీపీ అంబర్ కిషోర్ ఝా వివరాలు వెల్లడించారు. వరంగల్ జిల్లా గాంధీనగర్, సంగెం మండలానికి చెందిన నిందితుడు కోడూరి శ్రీనివాస్‌రావు, తనకు వరసకు మామ అయిన సూర్యాపేట జిల్లా తిరుమలగిరి ప్రాంతానికి చెందిన నాగమల్లేశ్వర్ రావుతో కలిసి అంధ్రప్రదేశ్, కర్నాటక, మహరాష్ట్ర నుంచి భారీ స్థాయిలో నకిలీ పత్తి విత్తనాలు తీసుకువచ్చి స్థానికంగా విక్రయించారు. గుంటూరు జిల్లా పెద్దకూరపాడుకు చెందిన ఏటుకూరి సుబ్బరావు వద్ద కోడూరి శ్రీనివాస్ రావు తన మామతో కలిసి పెద్ద మొత్తంలో నకిలీ పత్తి విత్తనాలను తక్కువ ధరకు కొనుగోలు చేశారు. రైతులను నమ్మించి నకిలీ పత్తి విత్తనాలను ఎక్కువ ధరకు విక్రయించేందుకు నిందితుడు శ్రీనివాస్‌రావు సిద్ధపడగా, పోలీసులకు అందిన పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్, సంగెం పోలీసులు సంయుక్తంగా దాడి నిర్వహించారు. నకిలీ పత్తి విత్తనాలతో పాటు, ప్రభుత్వ నిషేధిత 50 లీటర్ల గడ్డి మందును పోలీసులు స్వాధీనం చేసుకోని శ్రీనివాస్‌రావు అదుపులోకి తీసుకున్నారు. మరో ఘటనలో సంగెం మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మెంతుల రాజేష్ నిషేధిత గడ్డి మందును అక్రమంగా విక్రయిస్తున్నట్లుగా టాస్క్ ఫోర్స్ పోలీసులకు సమాచారం రావడంతో పోలీసులు నిందితుడి ఇంట్లో తనిఖీ చేయగా 72లీటర్ల గడ్డిమందును పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మల్లేశ్వర్, సుబ్బారావు పరారీలో ఉండగా వారి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్టు సీపీ వివరించారు.

నకిలీవి విక్రయిస్తే పీడీ యాక్ట్

నకిలీ విత్తనాలను విక్రయిస్తే సహించేది లేదని, ఎవరైనా నకిలీ విత్తనాలను విక్రయించినా, సరఫరా చేసినా వారిపై పీడీ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే తక్షణమే 8712685070 వాట్సప్ నంబర్‌కు సమచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ రెండు ఘటనల్లో నిందితులను పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన ట్రైనీ ఐపీఎస్ శుభం నాగ్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూధన్, ఇన్ స్పెక్టర్లు సార్ల రాజు, ఎస్.రవికుమార్, ఎస్సైలు నిస్సార్‌పాషా, శరత్‌కుమార్, సంగెం ఎస్సై నరేష్, ఏఏవో సల్మాన్ పాషా, మండల వ్యవసాయ అధికారి యాకయ్య, టాస్క్ ఫోర్స్ సిబ్బంది ఏఎస్సై ఉప్పలయ్య, హెడ్‌కానిస్టేబుళ్లు అశోక్, శ్రీనాథ్, మాధవరెడ్డి, కానిస్టేబుళ్ళు రాజేష్, భిక్షపతి, సురేష్, సాంబరాజు, నరేష్, కిరణ్, శ్రావణ్, సతీష్, శ్రీనివాస్, నాగరాజు ఇతర వ్యవసాయధికారులను పోలీస్ కమిషనర్ అభినందించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కు అండగా ఉంటా..

వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌కు ఎల్లవేళలా అండగా ఉంటానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన స్పోర్ట్స్ మీట్–2024 పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తాను రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి పదవులున్నా, లేకున్నా జర్నలిస్టులతో స్నేహపూర్వకంగా మెదులుతున్నానని, మంచి, చెడులో చేదోడు వాదోడుగా నిలుస్తున్నానని అన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని చెప్పిన నాయిని.. నిత్యం ఉరుకులు, పరుగులతో వార్తల సేకరణలో బిజీగా ఉండే జర్నలిస్టులకు క్రీడలు ఒక ఆటవిడుపని అన్నారు. స్పోర్ట్స్ మీట్–2024 పోస్టర్‌ను క్లబ్ బాధ్యులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, జర్నలిస్టు సంఘాల నేతలు బీఆర్ లెనిన్, తోట సుధాకర్, గడ్డం కేశవమూర్తి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

తూకాల్లో మోసాలకు పాల్పడితే చర్యలు

భూపాలపల్లి కలెక్టర్ భవేష్ మిశ్రా

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి/మహదేవపూర్ : ధాన్యం తూకాల్లో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి కలెక్టర్ భవేష్ మిశ్రా హెచ్చరించారు. శనివారం కాటారం మండలం అంకుశాపురం గ్రామ శివారు అన్నపూర్ణ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తక్కువ తూకం వేస్తున్నారని, నష్టపోతున్నామని దామరకుంట రైతుల ఫిర్యాదు మేరకు రైస్ మిల్ ను తనిఖీ చేశామని తెలిపారు. లారీల్లో ఉన్న ధాన్యం బస్తాలను తీయించి రైతుల సమక్షంలో తూకం వేయించారు. తూకంలో ఎలాంటి వ్యత్యాసం లేదని సక్రమంగానే ఉన్నదని ఎలాంటి అవకతవకలు జరిగినట్లు గుర్తించలేదని ఆయన పేర్కొన్నారు. ఎక్కడైనా తూకాల్లో అక్రమాలకు పాల్పడితే మిల్లులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ మేనేజర్ రాఘవేందర్, అధికారులు నర్సింగరావు, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ భవేష్ మిశ్రా

అమ్మ ఆదర్శ పాఠశాల్లో పనులను పూర్తి చేయాలి

అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శనివారం మహదేవపూర్ మండలంలోని ఆయా పాఠశాలల్లో జరుగుతున్న మరమ్మతు పనులను ఆయన పర్యవేక్షించారు. మండలంలోని ఎలికేశ్వరం, ఎంపీపీఎస్ పాఠశాలలో రూ.3.85 లక్షలు, మండల పరిషత్ పాఠశాలలో రూ.3.94 లక్షలు, బొమ్మపూర్ లోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో రూ.4.55 లక్షలు, మహాదేవపూర్ కేజీబీవీ పాఠశాలలో రూ.3.20 లక్షల వ్యయంతో చేపట్టిన పనులను కలెక్టర్ పర్యవేక్షించారు. అనంతరం మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్, పాఠశాలల హెడ్ మాస్టర్లు, వీవోలతో రివ్యూ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. వచ్చే ఆగస్టు 15 నాటికి అన్ని వసతులు ఏర్పాటు చేసి రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా పేరుపొందేలా పని చేయాలని సూచించారు. సమావేశంలో డీఆర్డీవో నరేష్, డీఈవో రామ్ కుమార్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ డీఇ సాయిలు, ఏఈ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

నూతన చట్టాలపై అవగాహన తప్పనిసరి

భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : దేశవ్యాప్తంగా జూలై 1 నుంచి నూతన చట్టాలను అమలు కానున్నాయని, చట్టాలపై అవగాహన కల్పించేందుకు భూపాలపల్లి జిల్లా పోలీసులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. ఈ మేరకు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని మాట్లాడారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం.. ఈ మూడు చట్టాలు జూలై 1 నుండి అమలులోకి రానున్నాయని అన్నారు. మారిన చట్టాలను అనుగుణంగా కేసులను నమోదు చేసే విధంగా పూర్తిగా సంసిద్ధమై ఉండాలని అన్నారు. బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎలా స్వీకరించాలి, ఏఏ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలి, స్టేషన్ బెయిల్ కు ఎవరు అర్హులు, చార్జిషీట్ ఎలా తయారు చేయాలి, నిందితులకు శిక్షలు ఖరారు చేయడంలో దర్యాప్తు అధికారులు ఎలా వ్యవహరించాలనే తదితర అంశాలపై కొత్త చట్టంలో మార్పులు, చేర్పులు చేశారని అన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ నారాయణ నాయక్, డీసీఆర్బీ, ఎస్బీ ఇన్స్ పెక్టర్లు రామకృష్ణ, వసంత్ కుమార్, భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్, రిజర్వు ఇన్స్ పెక్టర్లు రత్నం, కిరణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే

మావోయిస్టుల సమాచారమివ్వండి

మావోయిస్టుల ఆచూకీ, సమాచారం పోలీసులకు తెలపాలని, వారికి నగదు బహుమతి అందిస్తామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో కలిసి ఎస్పీ పది మంది మావోయిస్టుల ఫొటోలతో ఉన్న వాల్ పోస్టర్లను విడుదల చేశారు. వీరిపై రూ.65 లక్షల నగదు రివార్డు ఉందని పేర్కొన్నారు. మావోయిస్టులు తమ ఉనికి చాటుకోవాలనే ప్రయత్నంలో ఉన్నట్టు తమకు సమాచారం ఉందని, అటవీ గ్రామాల్లోని ప్రజలు మావోయిస్టులకు భయపడవద్దని, గ్రామాలకు వస్తే వారి సమాచారం భూపాలపల్లి ఎస్పీ 87126 58100, డీఎస్పీ, 87126 58103, కాటారం డీఎస్పీ 87126 58104, డయల్ 100 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ నారాయణ నాయక్, రిజర్వు ఇన్ స్పెక్టర్ కిరణ్, ఎస్సైలు పాల్గొన్నారు.